www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 150 | హైదరాబాద్ | సోమవారం | 18-08-2025 | పేజీలు: 05 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## యూరియా కొరతపై పార్లమెంట్‌లో ప్రస్తావించండి.



**హైదరాబాద్ ఆగస్టు 17 (సిద్దిపేట పవర్):**

రాష్ట్ర కాంగ్రెస్ ఎంపీలకు తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఫోన్ చేశారు. రాష్ట్రంలో యూరియా కొరత అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తాలని కోరారు. కేంద్రమంత్రి జేపీ నడ్డా దృష్టికి కూడా తీసుకెళ్లాలని సూచించారు. ఇప్పటికే మంత్రి తుమ్మల యూరియా కొరతపై కేంద్రానికి లేఖ రాసిన విషయం తెలిసిందే. రాష్ట్రానికి సరిపడా యూరియా కేటాయించాలని లేఖలో విజ్ఞప్తి చేశారు.

## బనకచర్ల ప్రాజెక్టుపై తేల్చాల్సింది కేంద్రమే!

బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభ్యంతరం

మిగులు జలాల వాటాలు తేలాకే కొత్త ప్రాజెక్టులు కట్టాలని స్పష్టీకరణ

నీటి వాటాలపై నిర్ణయం తీసుకోవాల్సింది కేంద్రమేనన్న భట్టి

విశాఖలో కాంగ్రెస్ 'ఓట్ల చోరీ' నిరసనలో పాల్గొన్న తెలంగాణ డిప్యూటీ సీఎం

ఓట్ల తొలగింపుతో బీజేపీ లబ్ధి పొందిందని ఆరోపణ



2

## ఓట్ చోరీ అనడం రాజ్యాంగాన్ని అవమానించడమే: ఈసీ

పౌరుల మధ్య ఈసీ విపక్ష చూపదు

బీహార్ SIRలో అన్ని పార్టీలను భాగస్వామ్యం చేశాం

తప్పుడు ఆరోపణలకు భయపడేది లేదు




2

# ఒక్క నెలా దాటినా కోతే!

'గృహజ్యోతి' ఉచిత విద్యుత్ పథకం కుదింపు యోచనలో ప్రభుత్వం

ప్రస్తుతం 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే వారికి ఈ పథకం వర్తింపు

ఇకపై ఏ నెలలో అయినా ఒక్కసారి 200 యూనిట్లు దాటితే లబ్ధిదారులకు ఉచిత విద్యుత్ బంద్!

కొత్తగా ఈ పథకంలో దరఖాస్తులను అంగీకరించొద్దని నిర్ణయం

ప్రస్తుతం 51.26 లక్షల ఉచిత విద్యుత్ కనెక్షన్లు..

వీటికి ప్రతినెలా రూ.185–200 కోట్ల వ్యయం

సబ్సిడీ భారం తగ్గించుకునేందుకు ఉన్నతస్థాయిలో చర్చలు



**హైదరాబాద్ ఆగస్టు 17 (సిద్దిపేట పవర్):**

విద్యుత్ వినియోగం నెలకు 200 యూనిట్లలోపు ఉంటే గృహజ్యోతి పథకం కింద లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ ఇస్తోంది. అయితే, ఈ పథకం లబ్ధిదారుల ఇంట్లో ఏదైనా శుభకార్యం జరిగి విద్యుత్ వినియోగం 200 యూనిట్లకు మించితే వారు పథకానికి అర్హత కోల్పోనున్నారా? అంటే అవుననే అంటున్నాయి రాష్ట్ర ప్రభుత్వవర్గాలు. ఈ మేరకు గృహజ్యోతి పథకాన్ని కుదించే అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తోందనే చర్చ జరుగుతోంది.

గృహజ్యోతి పథకం కింద ఇప్పటికే ఉన్న లబ్ధిదారుల సంఖ్యను కట్టడిచేయడంతోపాటు కొత్త లబ్ధిదారులు పెరగకుండా కసరత్తు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. దీనికోసం ఈ పథకం కింద కొత్తగా వచ్చిన దరఖాస్తులను కూడా పక్కనపెట్టాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఉచిత విద్యుత్ వినియోగదారుల సంఖ్య ఏటా పెరుగుతూపోతే ఆర్థిక భారం భారీగా పెరిగిపోతుందన్న ఆందోళనతో లబ్ధిదారుల సంఖ్యను కుదించాలని సర్కారు యోచిస్తున్నట్లు

..మిగతా 2లో

## ఓట్ల రాజకీయం.. దేశ భద్రతకు ముప్పు

తెలంగాణలో గెలిచింది కాంగ్రెస్సే కదా?

ఇక్కడా ఈవీఎం మిషన్లతోనే ఎన్నికలు

గెలిస్తే మిషన్లు లేదంటే ఈసీ పనిచేసినట్లా?

ఎంపీ ఈటల రాజేందర్



2

## ఓట్ల చోరీ కానివ్వం

ఈసీపై చర్యలకు వీల్లేకుండా చట్టం తెచ్చారు

మోదీ- షాలకు సాయం చేస్తున్నందుకే యాక్ట్

రాజ్యాంగాన్ని రక్షించే పోరాటమన్న రాహుల్

బిహార్ నుంచి ఓటర్ అధికార్ యాత్ర షురూ



2

## ఫార్మా విలేజ్‌లకు భూసేకరణ గండం

అర్ధాంతరంగా నిలిచిపోయిన 'లగచర్ల'భూ సేకరణ

సంగారెడ్డి జిల్లా డప్పూరులో నిలిచిన ఫార్మా విలేజ్ ప్రతిపాదన

మిగతా జిల్లాల్లోనూ ప్రతిపాదనలు కాగితాలకే పరిమితం

హైదరాబాద్ ఫార్మా సిటీ భూములు ఇతర అవసరాలకు కేటాయింపు?

ఫార్మా విలేజ్‌ల ఏర్పాటు జరగకుంటే బల్క్‌డ్రగ్ పరిశ్రమపై ప్రభావం

ఫార్మా పెట్టుబడులు కర్ణాటకకు తరలుతున్నాయంటూ ప్రచారం

**హైదరాబాద్ ఆగస్టు 17 (సిద్దిపేట పవర్):**

రాష్ట్రంలో ఫార్మా విలేజ్‌ల ఏర్పాటుకు భూ సేకరణ సవాలుగా మారింది. వికారాబాద్ జిల్లా లగచర్లలో భూసేకరణలో ఎదురవుతున్న సమస్యలను దృష్టిలో పెట్టుకుని ఫార్మా విలేజ్ ప్రతిపాదనను ప్రభుత్వం ఉపసంహరించుకుంది. సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్ మండలంలోనూ ఫార్మా విలేజ్ ఏర్పాటు కోసం నోటిఫికేషన్ విడుదల చేసినా.. భూసేకరణ ప్రక్రియ ముందుకు సాగడం లేదు. మిగతా చోట్ల ఫార్మా విలేజ్‌ల ఏర్పాటుకు అనువైన ప్రాంతాలు, భూమి లభ్యతను గుర్తించే దశలోనే అధికార యంత్రాంగం నిమగ్నమైంది.

'హైదరాబాద్ ఫార్మా సిటీ'ఏర్పాటు కోసం సేకరించిన 13వేల ఎకరాల భూమిని ఫ్యూచర్ సిటీతోపాటు యంగ్ ఇండియా యూనివర్సిటీ వంటి ఇతర అవసరాలకు ప్రభుత్వం కేటాయిస్తుందనే ప్రచారం జరుగుతోంది. మరోవైపు రాష్ట్రంలో ఫార్మా యూనిట్ల ఏర్పాటుకు భూకేటాయింపుల కోసం పారిశ్రామికవేత్తలు

..మిగతా 2లో





2

## ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్

ధన్‌ఖడ్ రాజీనామాతో తప్పనిసరి అయిన ఉపరాష్ట్రపతి ఎన్నిక

ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థిగా

మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్

సెప్టెంబర్ 9న పోలింగ్, అదే రోజు ఫలితాలు

ఎలక్టోరల్ కాలేజీలో ఎన్డీఏకు స్పష్టమైన సంఖ్యాబలం

గతంలో జార్ఖండ్ గవర్నర్‌గా, ఎంపీగా పనిచేసిన రాధాకృష్ణన్

ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టే యోచనలో ఇండియా కూటమి

## సాగు లెక్కలెప్పుడు?..

సర్వే ప్రక్రియ లేకుండానే కాకి లెక్కలు!

మొదలుకాని పంటల నమోదు ప్రక్రియ

మరో నెలరోజుల్లో పంటల కోతలు షురూ

క్రాప్ బుకింగ్ లేకుండా కొనుగోళ్లు ఎలా?

నమోదుకు నెలన్నర పాటు సమయం

1.08 కోట్ల ఎకరాల్లో సాగైనట్టు లెక్కలు



3

## ఈ దీపావళికి డబుల్ బోనస్

జీఎస్టీలో తర్వాతి తరం సంస్కరణలకు కేంద్రం కసరత్తు

ఈ దీపావళికి ప్రజలకు డబుల్ బోనస్ అందిస్తామన్న ప్రధాని

వస్తు, సేవల ధరలు తగ్గించి సామాన్యులకు మేలు చేయడమే లక్ష్యం

ప్రస్తుతం ఉన్న నాలుగు శ్లాబుల స్థానంలో రెండు శ్లాబుల విధానం

నిత్యావసరాలపై 5 శాతం, ఇతర వస్తువులపై 18 శాతం పన్ను ప్రతిపాదన

సెప్టెంబరులో జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఆమోదం పొందే అవకాశం



3

## కాళేశ్వరంపై ఇంకో కుట్ర..

అలా చేస్తే బేరింగ్‌లు దెబ్బతింటాయి

కాళేశ్వరం మోటార్లను ఉద్దేశపూర్వకంగా పాడుచేస్తున్నారని ఆరోపణ

రోజుకు రెండు మూడుసార్లు ఆన్, ఆఫ్ చేయడంతో బేరింగ్‌లకు ప్రమాదం అని వెల్లడి

మోటార్లు చెడిపోతే నెపం తమపై వేసేందుకే ఈ కుట్ర అని ఆగ్రహం

ప్రభుత్వాన్ని బీహెచ్ఈఎల్ కూడా హెచ్చరించిందన్న హరీశ్ రావు



2

# ఫార్మా విలేజ్‌లకు భూసేకరణ గండం

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వాన్ని సంప్రదిస్తున్నారు.

**పది ఫార్మా విలేజ్‌లకు ప్రతిపాదన**

ఫార్మారంగానికి రాష్ట్రాన్ని అంతర్జాతీయ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఫార్మా విలేజ్‌లు (లైఫ్ సైన్సెస్ హబ్)లు ఏర్పాటు చేస్తామని 2024 ఫిబ్రవరి 27న జరిగిన బయో ఆసియా సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన చేశారు. హైదరాబాద్ మినహా మిగిలిన 9 ఉమ్మడి జిల్లా పరిధిలో రూ.లక్ష కోట్ల పెట్టుబడులు, 5 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా ఫార్మా విలేజ్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. రెండు వేల నుంచి మూడు వేల ఎకరాల విస్తీర్ణంలో ఫార్మా విలేజ్‌ల ఏర్పాటుకు 20వేల ఎకరాలు అవసరమవుతాయని అంచనా వేశారు.

**తొలి దశలో లగచర్ల, న్యాల్‌కల్‌లో..**

వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం పరిధిలో ఫార్మా విలేజ్ కోసం భూ సేకరణకు 2024 జూలై 19న ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. లగచర్ల, దుద్యాలలో 580 మంది రైతుల నుంచి 1,358 ఎకరాలు సేకరిస్తామని చెప్పింది. సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్ మండలం డప్పూరు, వడ్డి, మల్గి గ్రామాల్లోనూ మరో ఫార్మా విలేజ్ ఏర్పాటుకు అవసరమయ్యే 2003.39 ఎకరాల భూ సేకరణకు 2024 ఆగస్టు 6న నోటిఫికేషన్ విడుదల చేశారు.

అయితే ఫార్మా విలేజ్‌తో తాము ఉపాధి కోల్పోతామని లగచర్ల రైతులు చేపట్టిన ఆందోళన తీవ్ర రూపం దాల్చడంతో ప్రభుత్వం ఈ ప్రతిపాదనను వెనక్కి తీసుకుంది. అయితే ఫార్మా విలేజ్‌కు బదులుగా 'మల్టీపర్పస్ ఇండ్రస్ట్రియల్ పార్కు'ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించి 1,358 ఎకరాల భూసేకరణకు గత నవంబర్ 29న మరో నోటిఫికేషన్ విడుదల చేసింది.

మల్టీపర్పస్ ఇండ్రస్ట్రియల్ పార్కు ఏర్పాటు భూసేకరణ ప్రక్రియ దాదాపు పూర్తి కాగా, మరో 150 ఎకరాల మేర సేకరించాల్సి ఉందని ప్రభుత్వ వర్గాలు చెప్పాయి. ఇదిలాఉంటే న్యాల్‌కల్‌లోనూ రైతుల నుంచి వ్యతిరేకత వెల్లువెత్తడంతో భూసేకరణ ప్రక్రియ నిలిచిపోయింది. ఇతర జిల్లాల నుంచి ఫార్మా విలేజ్‌ల ఏర్పాటుకు అవసరమైన భూమి లభ్యతకు సంబంధించి తమకు ఎలాంటి సమాచారం లేదని టీజీఐఐసీ వర్గాలు చెప్తున్నాయి.

**హైదరాబాద్ ఫార్మాసిటీ ఏర్పాటు పైనా..**

రంగారెడ్డి జిల్లా యాచారం, కందుకూరు మండలాల పరిధిలో 19వేల ఎకరాల్లో హైదరాబాద్ ఫార్మా సిటీ ఏర్పాటుకు గత ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇప్పటివరకు 11వేల ఎకరాల మేర భూ సేకరణ జరగ్గా, ఇందులో కొన్ని న్యాయపర వివాదాలు సాగుతున్నాయి. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ ఫార్మాసిటీ లక్ష్యాన్ని పునర్నిర్వచిస్తూ గ్రీన్ ఫార్మాసిటీతోపాటు సకల హంగులతో కూడిన ఫ్యూచర్ సిటీని ఏర్పాటు చేస్తామని ప్రకటించింది.

ఇందులో యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీ, ఏఐ సిటీ వంటి ప్రాజెక్టులను ప్రకటించింది. ఫార్మాసిటీ కోసం సేకరించిన భూములను అదే అవసరాలకు ఉపయోగించాలని లేని పక్షంలో తమ భూములు తిరిగి అప్పగించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఓ వైపు ఫార్మా విలేజ్‌లకు భూసేకరణ క్లిష్టంగా మారుతుండగా, మరోవైపు పొరుగునే ఉన్న కర్ణాటక ఫార్మా పెట్టుబడిదారులను ఆకట్టుకునేందుకు ప్రయత్నాలు చేస్తోందని పరిశ్రమల శాఖ వర్గాలు చెబుతున్నాయి.



# ఒక్క నెలా దాటినా కోతే!

మొదటిపేజీ తరువాయి

చెబుతున్నారు.

16 నెలల్లో 12 లక్షల మంది పెరిగారు..

గృహాలకు ప్రతినెలా 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామని గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించింది. అధికారంలోకి వచ్చాక 2024 మార్చి నుంచి గృహజ్యోతి పథకం అమలును ప్రారంభించింది. 2023 డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమం కింద దరఖాస్తు చేసుకున్న వారిలో ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఈ పథకం అమలవుతోంది. మొదట్లో 39 లక్షల మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు.

ఆ తరువాత కూడా దరఖాస్తులు రావడంతో ఈ లబ్ధిదారుల సంఖ్య పెరిగింది. దీంతో ప్రభుత్వంలో ఆందోళన వ్యక్తమైనట్టు తెలిసింది. పథకం ప్రారంభమైన 16 నెలల్లో కొత్తగా 12 లక్షల మంది చేరారు. అంటే జూలైలో ఈ పథకం కింద లబ్ధిదారులు 51.26 లక్షల మంది ఉన్నారు. ఈ పథకం అమలు కోసం ప్రభుత్వం సబ్సిడీ కింద ప్రతి నెలా రూ.185 నుంచి 200 కోట్ల వరకు రాష్ట్రంలోని రెండు విద్యుత్ పంపిణీ సంస్థల (డిస్కం)కు చెల్లిస్తోంది.

**ఒక్క యూనిట్ ఎక్కువైనా..**

విద్యుత్ వినియోగం ఆధారంగా 0-50 యూనిట్ల వరకు యూనిట్‌కు రూ.1.95 పైసలు, 51-100 యూనిట్ల వినియోగానికి యూనిట్‌కు రూ.3.10 చొప్పున బిల్లు వసూలు చేస్తారు. వినియోగం 100 యూనిట్లకు పెరిగితే 0-200 యూనిట్ల మధ్య వినియోగానికి ప్రతీ యూనిట్‌కు రూ.3.40 చొప్పున చెల్లించాలి. ప్రస్తుతం గృహజ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్ పొందుతున్న వారిలో 0-50, 50-100 యూనిట్లను వినియోగించే పేదలే ఎక్కువ.

వీరితోపాటు 100-200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించుకున్న లబ్ధిదారులందరికీ జీరో బిల్ వస్తోంది. అంటే 200 యూనిట్లలోపు కరెంటు వాడిన వారు బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేదు. అయితే, 200 యూనిట్లు దాటి ఒక్క యూనిట్ ఎక్కువైనా వారు పూర్తి బిల్లు చెల్లించాల్సి ఉంటుంది.

ఒక నెలలో 201 యూనిట్లు విద్యుత్ వినియోగించి.. ఆ తరువాత నెలలో 200 యూనిట్లలోపు విద్యుత్ వాడినా వారికి ఈ పథకం వర్తిస్తోంది. ఇకపై ఏదైనా నెలలో 200 యూనిట్లకు మించి విద్యుత్ వినియోగిస్తే వారిని శాశ్వతంగా ఈ పథకం కింద అనర్హులుగా పరిగణించాలని ప్రభుత్వం భావిస్తోంది. దీనిపై ఇప్పటికే ప్రభుత్వంలో ఉన్నతస్థాయిలో చర్చలు జరిగినట్టు తెలిసింది.



**తెల్ల కార్డులు 93 లక్షలు..**

గృహజ్యోతి పథకం మార్గదర్శకాల ప్రకారం తెల్లరేషన్ కార్డు ఉన్నవారంతా అర్హులు. రాష్ట్రంలో దాదాపు 93 లక్షల తెల్లకార్డులు ఉన్నాయి. ప్రస్తుతం ఉచిత విద్యుత్ లబ్ధిదారులు 51.26 లక్షల మంది ఉన్నారు. అయితే, 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే అర్హుల సంఖ్య పెరిగితే.. ఆ మేరకు ప్రభుత్వంపై ఆర్థిక భారం పెరుగుతుంది. సకాలంలో డిస్కంలకు ఆ నిధులు చెల్లించకుంటే ఆ సంస్థలు ఆర్థికంగా ఇబ్బందులు పడే అవకాశం ఉంటుంది.

ఉచిత విద్యుత్ కోసం ప్రభుత్వం ప్రతినెలా రూ.185 కోట్ల నుంచి రూ.200 కోట్ల వరకు డిస్కంలకు సబ్సిడీగా చెల్లిస్తోంది. వినియోగదారుల సంఖ్య పెరిగితే సబ్సిడీ మొత్తం కూడా భారీగా పెరుగుతుంది. అందువల్ల 200 యూనిట్లకు మించి విద్యుత్ వినియోగించే వారిని అనర్హులుగా ప్రకటిస్తే ఖజానాపై భారం గణనీయంగా తగ్గుతుందని అధికారవర్గాలు అంచనా వేస్తున్నాయి.

# కాళేశ్వరంపై ఇంకో కుట్ర..

- అలా చేస్తే బేరింగ్‌లు దెబ్బతింటాయి
- కాళేశ్వరం మోటార్లను ఉద్దేశపూర్వకంగా పాడుచేస్తున్నారని ఆరోపణ
- రోజుకు రెండు మూడుసార్లు ఆన్, ఆఫ్ చేయడంతో బేరింగ్‌లకు ప్రమాదం అని వెల్లడి
- మోటార్లు చెడిపోతే నెపం తమపై వేసేందుకే ఈ కుట్ర అని ఆగ్రహం
- ప్రభుత్వాన్ని బీహెచ్‌ఈఎల్ కూడా హెచ్చరించిందన్న హరీశ్ రావు



**హైదరాబాద్ ఆగస్టు 17 (సిద్దిపేట పవర్):**

కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రాజెక్టులోని మోటార్లను ఉద్దేశపూర్వకంగా దెబ్బతీసి, ఆ నెపాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై మోపేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు.

ప్రస్తుతం కాళేశ్వరం పంపుహౌస్‌లలోని మోటార్లను రోజుకు రెండు నుంచి మూడుసార్లు అనవసరంగా ఆన్, ఆఫ్ చేస్తున్నారని హరీశ్ రావు పేర్కొన్నారు. ఇలా తరచూ విద్యుత్ సరఫరాను నిలిపివేసి, తిరిగి ప్రారంభించడం వల్ల మోటార్లలోని కీలకమైన బేరింగ్‌లు దెబ్బతినే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మోటార్లు పాడైపోయిన తర్వాత, దానిని సాకుగా చూపి తమను బద్నామ్ చేయాలన్నదే ప్రభుత్వ అసలు ఉద్దేశమని ఆయన ఆరోపించారు.

ఈ విషయంపై భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (బీహెచ్‌ఈఎల్) అధికారులు కూడా ప్రభుత్వాన్ని హెచ్చరించారని హరీశ్ రావు గుర్తుచేశారు. మోటార్లను ఈ విధంగా ఆపరేట్ చేయడం సురక్షితం కాదని వారు స్పష్టం చేసినప్పటికీ, ప్రభుత్వం వారి సూచనలను పెడచెవిన పెడుతోందని ఆయన మండిపడ్డారు. కేవలం రాజకీయ కక్ష సాధింపు కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని ఆయన విమర్శించారు.

# ఓట్ల రాజకీయం.. దేశ భద్రతకు ముప్పు

- తెలంగాణలో గెలిచింది కాంగ్రెస్సే కదా?
- ఇక్కడా ఈవీఎం మిషన్లతోనే ఎన్నికలు
- గెలిస్తే మిషన్లు లేదంటే ఈసీ పనిచేసినట్టా?
- ఎంపీ ఈటల రాజేందర్

**హైదరాబాద్ ఆగస్టు 17 (సిద్దిపేట పవర్):**

ఓట్ల కోసం, అధికారం కోసం కాంగ్రెస్ దేశ భద్రతనే పణంగా పెట్టడం మంచి పద్ధతి కాదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బోడిగ శోభ కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ తెలంగాణలో గెలిచింది కాంగ్రెస్ పార్టీయేనని, ఇక్కడ కూడా ఈవీఎం మిషన్లతోనే ఎన్నికలు జరిగాయి కదా? అని ప్రశ్నించారు. వారు గెలిస్తే మిషన్లు పనిచేసినట్టు లేదంటే ఎలక్షన్ కమిషన్ పనిచేసినట్టా? అని రాజేందర్ ప్రశ్నించారు. ఓడిపోతే మాత్రం ఎలక్షన్ కమిషన్ పనిచేయనట్లా అని నిలదీశారు. ఓట్ల కోసం, అధికారం కోసం దేశ భద్రతనే పణంగా పెడతామనుకునే చవకబారు ఆరోపణలు సరికాదని మండిపడ్డారు. ఓట్ల చోరీ జరిగినట్లు బీజేపీపై దుష్ప్రచారం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇదెక్కడి దిక్కుమాలిన ఆలోచన? అంటూ ఈటల ఫైర్ అయ్యారు. ఉదాహరణకు హైదరాబాద్‌లో అద్దెకు ఉండేవారు ఒక ప్రాంతం నుంచి ఇంకో ప్రాంతానికి మారుతూ ఉంటారని, ఊరు నుంచి పట్టణాలకు వలస వస్తూ ఉంటారన్నారు. వీరి ఓట్లను సరిచేయాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌పై ఉంటుందన్నారు. ఓట్ల నమోదు, డబుల్ ఓట్లను తొలగించే విధానం నిరంతర ప్రక్రియని తెలిపారు. బీహార్ బోర్డర్‌లో ఉన్న ప్రాంతమని, ఇక్కడికి బంగ్లాదేశ్ ఇతర ప్రాంతాల నుంచి వచ్చే అవకాశం ఉందన్నారు. అలా వచ్చిన వారికి ఆధార్ కార్డులు సిటిజన్ షిప్ ఇవ్వడం ఎంత మాత్రం దేశానికి క్షేమం కాదని ఈటల వ్యాఖ్యానించారు.



# ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్

- ధన్‌ఖడ్ రాజీనామాతో తప్పనిసరి అయిన ఉపరాష్ట్రపతి ఎన్నిక
- ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్
- సెప్టెంబర్ 9న పోలింగ్, అదే రోజు ఫలితాలు
- ఎలక్టోరల్ కాలేజీలో ఎన్డీఏకు స్పష్టమైన సంఖ్యాబలం
- గతంలో జార్ఖండ్ గవర్నర్‌గా, ఎంపీగా పనిచేసిన రాధాకృష్ణన్
- ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టే యోచనలో ఇండియా కూటమి



**న్యూఢిల్లీ ఆగస్టు 17 (సిద్దిపేట పవర్):**

భారత ఉపరాష్ట్రపతి ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థిని ఎన్డీఏ కూటమి ఖరారు చేసింది. మహారాష్ట్ర గవర్నర్‌గా పనిచేస్తున్న సీనియర్ నేత సీపీ రాధాకృష్ణన్‌ను తమ అభ్యర్థిగా ప్రకటించింది. ప్రస్తుత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అనారోగ్య కారణాలతో తన పదవికి రాజీనామా చేయడంతో ఈ ఎన్నిక అనివార్యమైంది.

రాధాకృష్ణన్ ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గతంలో ఆయన జార్ఖండ్ గవర్నర్‌గా, 1998 నుంచి 2004 వరకు లోక్‌సభ సభ్యుడిగా కూడా పనిచేశారు. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీలో ఎన్డీఏకు సంఖ్యాబలం స్పష్టంగా ఉంది. సుమారు 422 మంది సభ్యుల మద్దతు ఉండటంతో రాధాకృష్ణన్ విజయం లాంఛనమేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

ఈ ఎన్నికల షెడ్యూల్‌ను భారత ఎన్నికల సంఘం ఆగస్టు 7న విడుదల చేసింది. దీని ప్రకారం, సెప్టెంబర్ 9న పోలింగ్ జరగనుంది. నామినేషన్ల దాఖలుకు ఆగస్టు 21 చివరి తేదీ కాగా, ఆగస్టు 22న నామినేషన్ల పరిశీలన, ఆగస్టు 25న నామినేషన్ల ఉపసంహరణకు గడువుగా నిర్ణయించారు. రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఈ ఎన్నిక జరగనుంది.

మరోవైపు, ప్రతిపక్ష 'ఇండియా' కూటమి కూడా తమ తరపున ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టేందుకు ప్రయత్నాలు చేస్తోంది. అయితే, ఎన్డీఏకు ఉన్న బలమైన సంఖ్యాబలం ముందు ప్రతిపక్ష అభ్యర్థి గెలుపు కష్టమేనని అర్థమవుతోంది.

# ఓట్ చోరీ అనడం రాజ్యాంగాన్ని అవమానించడమే: ఈసీ

- పౌరుల మధ్య ఈసీ విపక్ష చూపదు
- బీహార్ SIRలో అన్ని పార్టీలను భాగస్వామ్యం చేశాం
- తప్పుడు ఆరోపణలకు భయపడేది లేదు

**నేషనల్‌బ్యూరో ఆగస్టు 17 (సిద్దిపేట పవర్):**

బీహార్ ఓటర్ల ప్రత్యేక సవరణపై విమర్శలు వస్తున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం మీడియా సమావేశం నిర్వహించింది. ఈసమావేశంలో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ మాట్లాడుతూ.. చట్టాలను ఈసీ ఎప్పుడూ గౌరవిస్తుంది, ఆచరిస్తుందని స్పష్టం చేశారు. ఓట్ చోరీ అనడం రాజ్యాంగాన్ని అవమానించడమే అని, ఓటు చోరీ వ్యాఖ్యలను ఖండించారు. ఎన్నికల సంఘానికి అధికార, విపక్ష పార్టీలు సమానమని అన్నారు.

18ఏళ్లు నిండిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు ఉంటుందని, పౌరుల మధ్య ఈసీ విపక్ష చూపదని అన్నారు. ఎన్నికల సంఘాన్ని విమర్శించడం సరికాదని, బీహార్ SIRలో అన్ని పార్టీలను భాగస్వామ్యం చేశామని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం చేస్తున్న కసరత్తుపై కావాలనే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, ఎన్నికల సంఘం పూర్తి బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు. బీహార్‌లో ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి సెప్టెంబర్ 1 వరకు సమయం ఉందని, తమ బాధ్యత నుంచి వెనక్కి వెళ్లలేదని వెల్లడించారు. తమపై చేస్తున్న తప్పుడు ఆరోపణలకు భయపడేది లేదుని, ప్రతిపక్షాలు ఓటర్లను తప్పుదారి పట్టిస్తున్నాయని అన్నారు.

ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి లోపాలను తొలగించడంలో ఓటర్లు, రాజకీయ పార్టీల నాయకులు తమ వంతు కృషి చేస్తున్నారని అన్నారు. ముసాయిదా జాబితాలోని క్లెయిమ్‌లు, అభ్యంతరాల సమయం ఆగస్టు 1 నుంచి సెప్టెంబర్ 1 వరకు ఉందని, గడువు తీరడానికి ఇంకా పదిహేను రోజులు మిగిలి ఉన్నాయి తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితాలోని లోపాలను అన్ని రాజకీయ పార్టీలు ఫారమ్ కింద సమర్పించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ ద్వారాలు అందరికీ సమానంగా తెరిచి ఉన్నాయని స్పష్టం చేశారు.

జిల్లా అధ్యక్షుడు, బీఎల్ఏల ధృవీకరణ జాతీయ పార్టీకి చేరకపోవడం, గందరగోళాన్ని వ్యాప్తి చేయడానికి ప్రయత్నించడం ఆందోళన కలిగించే విషయని అన్నారు. బీహార్‌లోని 7 కోట్లకు పైగా ఓటర్లు ఎన్నికల కమిషన్‌కు మద్దతు ఇస్తే, ఈసీ విశ్వసనీయతను ఎవరూ ప్రశ్నించలేరని అన్నారు. గత రెండు దశాబ్దాలుగా అన్ని రాజకీయ పార్టీలు ఓటర్ల జాబితాలో మెరుగుదల కోరుతున్నాయని, ఈ డిమాండ్‌ను నెరవేర్చడానికి బీహార్ నుంచి SIR ప్రారంభించినట్లు తెలిపారు. సాధారణంగా ఎన్నికల షెడ్యూల్ ప్రకటన తప్ప మరే ఇతర అంశంపైనా ఎన్నికల కమిషన్ అధికారికంగా విలేకరుల సమావేశం నిర్వహించడం అనేది జరగదు. కానీ ఈ రోజు ఈసీ మొదటి సారి సమావేశం నిర్వహించింది.




# బనకచర్ల ప్రాజెక్టుపై తేల్చాల్సింది కేంద్రమే!

- బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభ్యంతరం
- మిగులు జలాల వాటాలు తేలాకే కొత్త ప్రాజెక్టులు కట్టాలని స్పష్టీకరణ
- నీటి వాటాలపై నిర్ణయం తీసుకోవాల్సింది కేంద్రమేనన్న భట్టి
- విశాఖలో కాంగ్రెస్ 'ఓట్ల చోరీ' నిరసనలో పాల్గొన్న తెలంగాణ డిప్యూటీ సీఎం
- ఓట్ల తొలగింపుతో బీజేపీ లబ్ధి పొందిందని ఆరోపణ

**హైదరాబాద్ ఆగస్టు 17 (సిద్దిపేట పవర్):**

గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించాలనుకుంటున్న గోదావరిబనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. మిగులు జలాల్లో తెలుగు రాష్ట్రాల వాటాలు తేలిన తర్వాతే గోదావరిపై ఎలాంటి కొత్త ప్రాజెక్టులు నిర్మించినా అది చట్టబద్ధంగా, న్యాయంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. నీటి వాటాలను నిర్ధారించాల్సిన పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని ఆయన పేర్కొన్నారు.

'ఓట్ల చోరీ' నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు విశాఖపట్నంలో వచ్చిన భట్టి విక్రమార్క, మీడియాతో మాట్లాడారు. ఏపీ ప్రతిపాదించిన బనకచర్ల ప్రాజెక్టుపై అడిగిన ప్రశ్నలకు ఆయన స్పందించారు. నదీజలాల కోసమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తుచేశారు. ప్రస్తుతం తమ రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు పూర్తయి, నీటి కేటాయింపులు జరిగిన తర్వాతే మిగులు జలాల అంశంపై ఒక స్పష్టత వస్తుందని ఆయన వివరించారు.

అయితే, ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాజెక్టును గట్టిగా సమర్థించారు. పోలవరం నుంచి వృథాగా సముద్రంలోకి పోయే గోదావరి వరద నీటిని బనకచర్లకు తరలించి రాయలసీమను అభివృద్ధి చేయాలనేది తమ లక్ష్యమని చెప్పారు. దిగువ రాష్ట్రంగా వరదల వల్ల తాము నష్టపోతున్నామని, అలాంటి వరద నీటిని వాడుకుంటామంటే అభ్యంతరాలు ఎందుకని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టుతో ఏ రాష్ట్ర ప్రయోజనాలకు నష్టం జరగదని భరోసా ఇచ్చారు.

**'ఓట్ల చోరీ' నిరసనలో పాల్గొన్న భట్టి**

ఇదే పర్యటనలో, భట్టి విక్రమార్క ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన 'ఓట్ల చోరీ' నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఓటర్ల జాబితా నుంచి పేర్లను తొలగించడం పౌర హక్కులను కాలరాయడమేనని ఆయన అన్నారు. అర్హులైన ఓటర్లను తొలగించి, బోగస్ ఓట్లను చేర్చడం ద్వారా బీజేపీ లబ్ధి పొందిందని ఆరోపించారు. ఈ విషయంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధారాలతోసహా మోదీ ప్రభుత్వాన్ని నిలదీశారని గుర్తుచేశారు. అయినప్పటికీ, ఎన్నికల సంఘం బీజేపీకి అనుకూలంగా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని ఆయన విమర్శించారు.



# ఓట్ల చోరీ కానివ్వం

- ఈసీపై చర్యలకు వీల్లేకుండా చట్టం తెచ్చారు
- మోదీ- షాలకు సాయం చేస్తున్నందుకే యాక్ట్
- రాజ్యాంగాన్ని రక్షించే పోరాటమన్న రాహుల్
- బిహార్ నుంచి ఓటర్ అధికార్ యాత్ర షురూ



**పాట్నా, ఆగస్టు 17 (సిద్దిపేట పవర్ ):** బిహార్‌లో ఓట్ల చోరీకి 'ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ' ఓ మార్గమని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఎన్నికల సంఘం (ఈసీ)పై ఎలాంటి చర్యలకు అవకాశం లేకుండా 2023లో కేంద్రం ఓ చట్టం తీసుకొచ్చిందని, ప్రధాని నరేంద్ర మోదీ అమిత్ షాలకు ఈసీ సాయం చేస్తున్నందుకే ఇలా చేసిందని తీవ్ర ఆరోపణలు చేశారు. ఓటర్ల జాబితా అవకతవకల విషయంలో ప్రతిపక్షాల ఆరోపణలపై ఎన్నికల సంఘం మీడియా సమావేశం నిర్వహించిన అనంతరం రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. బిహార్‌లో 'ఓటర్ అధికార్ యాత్ర' తొలిరోజు ముగింపు సభలో ప్రసంగిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన సీసీ ఫుటేజీల విషయంలో ప్రభుత్వం చట్టాన్ని ఎందుకు మార్చింది? ఎన్నికల కమిషనర్లపై ఎటువంటి కేసు నమోదు చేసేందుకు వీల్లేకుండా 2023లో చట్టం చేసింది. మోదీ, షాలకు ఈసీ సాయం చేయడంతోపాటు ఓట్ల చోరీలో పాలుపంచుకుంటున్నందుకు ఎవరూ చర్యలు తీసుకోకూడదనే దీన్ని రూపొందించింది. రాజ్యాంగాన్ని, ఒక వ్యక్తి ఒక ఓటు సూత్రాన్ని కాపాడుకునేందుకు పోరాటం చేస్తున్నాం. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పేరిట బిహార్‌లో ఓట్ల తొలగింపు, చేర్పుల వంటి కుట్రలకు తెరలేపారు. ఇండియా కూటమి దీనికి అనుమతించబోదు' అని రాహుల్ తేల్చి చెప్పారు.

# ఈ దీపావళికి డబుల్ బోనస్

- జీఎస్టీలో తర్వాతి తరం సంస్కరణలకు కేంద్రం కసరత్తు
- ఈ దీపావళికి ప్రజలకు డబుల్ బోనస్ అందిస్తామన్న ప్రధాని
- వస్తు, సేవల ధరలు తగ్గించి సామాన్యులకు మేలు చేయడమే లక్ష్యం
- ప్రస్తుతం ఉన్న నాలుగు శ్లాబుల స్థానంలో రెండు శ్లాబుల విధానం
- నిత్యావసరాలపై 5 శాతం, ఇతర వస్తువులపై 18 శాతం పన్ను ప్రతిపాదన
- సెప్టెంబరులో జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఆమోదం పొందే అవకాశం



**నేషనల్‌బ్యూరో ఆగస్టు 17 (సిద్దిపేట పవర్):**

ఈ ఏడాది దీపావళికి దేశ ప్రజలకు డబుల్ బోనస్ అందుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. వస్తు, సేవల ధరలను తగ్గించి పేద, మధ్యతరగతి వర్గాలకు మేలు చేకూర్చేందుకు జీఎస్టీలో తర్వాతి తరం సంస్కరణలు తీసుకురానున్నట్లు ఆయన వెల్లడించారు. ఢిల్లీలో రెండు ప్రధాన రహదారి ప్రాజెక్టులను ప్రారంభిస్తూ ఆదివారం ఆయన ఈ కీలక ప్రకటన చేశారు.

సుపరిపాలన విస్తరణే తమకు సంస్కరణ అని పేర్కొన్న ప్రధాని, ప్రజల జీవితాలను, వ్యాపారాలను సులభతరం చేసేందుకు రానున్న రోజుల్లో మరిన్ని సంస్కరణలు రానున్నాయని తెలిపారు. "ఈ ప్రయత్నంలో భాగంగా జీఎస్టీలో తర్వాతి తరం సంస్కరణలు రాబోతున్నాయి. ఈ దీపావళికి జీఎస్టీ సంస్కరణల రూపంలో పౌరులకు డబుల్ బోనస్ లభిస్తుంది" అని మోదీ అన్నారు.

ఈ సంస్కరణలకు సంబంధించిన పూర్తి ఫ్రేమ్‌వర్క్‌ను అన్ని రాష్ట్రాలకు పంపించామని, ఈ ప్రక్రియను వేగంగా పూర్తి చేయడానికి అన్ని రాష్ట్రాలు సహకరించాలని ప్రధాని కోరారు. మరోవైపు, కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఇప్పటికే జీఎస్టీ కౌన్సిల్‌కు కీలక ప్రతిపాదనలు పంపింది. ప్రస్తుతం ఉన్న 5 శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతం అనే నాలుగు శ్లాబుల స్థానంలో... కేవలం 5 శాతం, 18 శాతం అనే రెండు శ్లాబులను మాత్రమే అమలు చేయాలని ప్రతిపాదించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

ఈ కొత్త విధానంలో సామాన్యులు వినియోగించే నిత్యావసరాలు, ఆరోగ్య సంబంధిత వస్తువులు, హస్తకళలు, ఇన్సూరెన్స్ వంటి వాటిపై 5 శాతం పన్ను ఉంటుంది. ఫ్రిజ్, టీవీ వంటి ఇతర తయారీ వస్తువులపై 18 శాతం పన్ను విధిస్తారు. అయితే, సిగరెట్లు, పొగాకు, చక్కెర పానీయాలు, పాన్ మసాలా వంటి లగ్జరీ, హానికర వస్తువులపై 40 శాతం ప్రత్యేక పన్ను విధానం యథాతథంగా కొనసాగుతుంది.

ఈ ప్రతిపాదనపై చర్చించి ఆమోదం తెలిపేందుకు జీఎస్టీ కౌన్సిల్ సెప్టెంబరులో సమావేశమయ్యే అవకాశం ఉంది. ఈ పన్నుల హేతుబద్ధీకరణ ద్వారా దేశంలో వినియోగం పెరిగి, ఆర్థిక వృద్ధికి ఊతం లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మార్పులు ప్రతి ఇంటికీ, ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు మేలు చేస్తాయని, అలాగే వ్యాపారులు, పారిశ్రామికవేత్తలకు కూడా ప్రయోజనం చేకూరుస్తాయని ప్రధాని వివరించారు.



## నూతన గృహప్రవేశానికి హాజరైన చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ ఆగస్టు 18 ప్రతినిధి**

చేగుంట మండలం పులిమామిడి గ్రామానికి చెందిన కుమార్ (లడ్డు) నూతన గృహ ప్రవేశానికి హాజరైన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఈకార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఐలాపురం కనకయ్య యాదవ్, చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోలిపేట ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొనడం

## ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనం

- రాష్ట్రంలో జీవనాధారం వరి పంటనే తక్షణమే సరఫరా చేయాలి
- లేకుంటే ఆందోళన తప్పదు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రజనీకాంత్ రెడ్డి

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ , ఆగస్టు 17: ప్రతినిధి**

దుబ్బాక నియోజకవర్గ ప్రాంతంలో రైతులు వరి పంట పైనే ఆధారపడి ఉన్నారని సకాలంలో యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కోమటిరెడ్డి రజనీకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో 100కు 90 శాతం వరి పంటపైనే ఆధారపడి జీవన సాగిస్తున్నారని గుర్తు చేశారు. రైతులకు యూరియా సరఫరా చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని ప్రభుత్వమని విమర్శించారు. గత పది సంవత్సరాల కెసిఆర్ ప్రభుత్వంలో ఏ ఒక్క రైతు కూడా యూరియా కోసం రోడ్డు ఎక్కిన దాఖలాలు లేవు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు నుండి యూరియా ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం ప్రాజెక్టుల ద్వారా ప్రతి గుంటకు నీళ్లు అందించారని గుర్తు చేశారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం... రైతు ఏడ్చిన రాజ్యం ఏ ప్రభుత్వం ముందుకు పోలేదని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రతి కార్యకర్తను, నాయకున్ని రైతుల పక్షాన 24 గంటలు అండగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారన్నారు. రైతు లేనిదే రాజ్యం లేదని మరోసారి అన్నారు. రైతుల నడ్డి విరిచేందుకు యూరియా సరఫరా చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఆయన అన్నారు. దుబ్బాక నియోజకవర్గం లో మల్లన్న సాగర్ తో ప్రతి ఎకరాకు నిరంధించిన ఘనత గత ప్రభుత్వానికి దక్కింది అన్నారు. నియోజకవర్గంలో వరి పంట తప్ప వేరే పంటలు పండని ప్రాంతమని అట్టి పంటలకు యూరియా సరఫరా చేయడంలో నిర్లక్ష్యం చేస్తే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతుల పక్షాన ఉండి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని మెడలు వంచి తీరుదామని ఆయన విమర్శించారు. తక్షణమే రైతులకు యూరియా సరఫరా చేయాలని లేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.



# సాగు లెక్కలెప్పుడు?..

- సర్వే ప్రక్రియ లేకుండానే కాకి లెక్కలు!
- మొదలుకాని పంటల నమోదు ప్రక్రియ
- మరో నెలరోజుల్లో పంటల కోతలు షురూ
- క్రాప్ బుకింగ్ లేకుండా కొనుగోళ్లు ఎలా?
- నమోదుకు నెలన్నర పాటు సమయం
- 1.08 కోట్ల ఎకరాల్లో సాగైనట్టు లెక్కలు

**హైదరాబాద్ ఆగస్టు 17 (సిద్దిపేట పవర్):**

ఓ వైపు వానకాలం పంటల సాగు సీజన్ ముగింపు దశకు చేరుకుంటున్నది. మరోవైపు నెల రోజుల్లో మక్కజొన్న వంటి పంటలు కోతకు రానున్నాయి. కానీ వ్యవసాయ శాఖ మాత్రం ఇప్పటివరకు పంటల నమోదు (క్రాప్ బుకింగ్) ప్రక్రియను చేపట్టనేలేదు. కనీసం ఎప్పటినుంచి ప్రారంభిస్తారనే ప్రణాళిక కూడా సిద్ధం చేయకపోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో పంటల కొనుగోళ్లు ఏ విధంగా చేస్తారనేది అయోమయంగా మారింది. ఏ రైతు, ఏ పంట, ఎంత విస్తీర్ణం సాగు వేశారనే క్రాప్ బుకింగ్ వివరాల ఆధారంగానే పంటలు కొనుగోళ్లు చేస్తారు. కానీ ఇప్పటివరకు ఆ వివరాలను వ్యవసాయ శాఖ సిద్ధం చేయలేదు. ఇది పంటల కొనుగోళ్లపై ఈ ప్రభావం పడే అవకాశం ఉన్నది. క్రాప్ బుకింగ్ పూర్తి చేయడానికి కనీసం నెలన్నర రోజుల సమయం పడుతుందని అంచనా. ఈ నేపథ్యంలో ఇప్పుడు మొదలు పెట్టినా.. పూర్తి కావడానికి సెప్టెంబర్ నెలాఖరు అవుతుంది. ఇప్పటికే పలు చోట్ల మక్కజొన్న కోతకు వచ్చింది. అక్టోబర్‌లో వరి కూడా కోతకు వస్తుంది. ఈ నేపథ్యంలో వ్యవసాయ శాఖ ఎందుకింత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**వ్యవసాయ శాఖలో ప్రణాళికాలోపం**

వ్యవసాయ శాఖలో ప్రణాళికాలోపం కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రైతుబీమా పథకం గడువు ముగియడానికి రెండురోజుల ముందే రైతుల నుంచి దరఖాస్తులు తీసుకున్నది. ఇప్పుడు పంటల నమోదుపై నిర్ణయం తీసుకోవడంపై తాత్సారం చేస్తున్నది. వాస్తవానికి జూలై నెలాఖరు లేదా ఆగస్టు మొదటివారం నుంచే క్రాప్ బుకింగ్ ప్రారంభించాలి. కానీ అధికారులు మాత్రం ఏమీ పట్టనట్టుగా వ్యవహరిస్తుండటంపై విస్మయం వ్యక్తమవుతున్నది. గత సీజన్‌లో క్రాప్ బుకింగ్ కోసం కేంద్రం అమలు చేస్తున్న డిజిటల్ క్రాప్ సర్వే (డీసీఎస్) విధానాన్ని అమలు చేశారు. ఈ సీజన్‌లో సాధారణ సర్వే చేస్తారా? లేక డీసీఎస్ అమలు చేస్తారా? అనే అంశంపైనా స్పష్టత లేదు. ముందస్తు ప్రణాళికలు లేకుండా వ్యవహరిస్తున్న వ్యవసాయ శాఖ ఉన్నతాధికారుల తీరుపై ఏఈవోలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. తక్కువ గడువు విధించి పని పూర్తిచేయాలంటూ తీవ్ర ఒత్తిడి చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.



**కాకి లెక్కలేనా?**

వ్యవసాయ శాఖ ప్రస్తుతం విడుదల చేస్తున్న సాగు లెక్కలన్నీ కాకి లెక్కలేనా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రంలో పంటల సాగుకు సంబంధించి వ్యవసాయ శాఖ ప్రతి బుధవారం వీక్లీ రిపోర్ట్‌ను విడుదల చేస్తుంది. ఈ నివేదిక ప్రకారం ఈ నెల 13 వరకు 1.08 కోట్ల ఎకరాల్లో పంటలు సాగైనట్టు పేర్కొన్నది. ఇందులో 45.20 లక్షల ఎకరాల్లో వరి, 44.63 లక్షల ఎకరాల్లో పత్తి, 5.96 లక్షల ఎకరాల్లో మక్క, 4.70 లక్షల ఎకరాల్లో కంది పంటలు సాగైనట్టు పేర్కొన్నది. ఏఈవోలు క్షేత్రస్థాయికి వెళ్లింది లేదు.. పంటలను పరిశీలించిదీ లేదు. పంటలను సర్వే చేసిందీ లేదు. ఈ నేపథ్యంలో పంటల సాగుపై ఎలాంటి లెక్కలను ప్రామాణికంగా తీసుకున్నదనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. నిరుడు సాగు అంచనాలను పరిగణనలోకి తీసుకొని 5 లేదా 10 శాతం అదనంగా లెక్కించి సాగు లెక్కలు వేస్తున్నట్టు ఓ ఏఈవో చెప్పడం, ఇప్పటివరకు తమకు క్రాప్ బుకింగ్ ఆదేశాలే రాలేదని సంచలనంగా మారింది.



## దుబ్బాక నియోజకవర్గం సంబధించిన పలు వివాహాలకు హాజరైన కొత్త ప్రభాకర్ రెడ్డి

**దుబ్బాక సిద్ది పేట పవర్ న్యూస్ ఆగస్టు 18 ప్రతినిధి**

శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి మరియు ఎస్సీ. ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ప్రజా ప్రతినిధులు.. సిద్ధిపేట లోని పద్మనాయక వెలమ ఫంక్షన్ హాల్ లో తొగుట మండల పెద్దమాసన్ పల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కంది రాంరెడ్డి కుమారుని వివాహానికి, బాలాజీ గార్డెన్ లో సిద్ది పేట టౌన్ యూత్ ప్రెసిడెంట్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి కూతురు వివాహానికి, సిద్దిపేట రెడ్డి ఫంక్షన్ హాల్ లో చేగుంట మండల గొల్లపల్లి గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చెరియాల మోహన్ రెడ్డి కుమారుని వివాహం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు..



## ఆపన్న హస్త మిత్ర బృందం నీరుపేద కుటుంబాలకు రూ. 40,000 ఆర్థిక సహాయం అందజేత

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** ఆపన్న హస్త మిత్ర బృందం అనారోగ్యంతో చికిత్స పొందుతున్న రెండు నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. 109 సింగాటం కార్యక్రమం వివరాల్లోకి వెళితే సింగాటం గ్రామవాసి చెట్టి కరుణాకర్ గౌడ్ ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు.ఈ మధ్యనే అనారోగ్యం ఉండడంతో ఆసుపత్రిలో చూపిస్తే పెద్దపేగు ఇన్ఫెక్షన్ వచ్చి ఆపరేషన్ చేయాలన్నారు. ఇప్పటివరకు 3 లక్షల వరకు ఖర్చుతో వైద్యం చేయించుకున్నారు. భార్య ఇద్దరు ఆడ పిల్లలతో ఆర్థికంగా బాధపడుతున్నాడని తెలుసుకొని వీరికి అండగా వాళ్ళ ఆరోగ్య ఖర్చుల నిమిత్తం నగదు రూపంలో ఒక రూ.20,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. 110 అహ్మదీపూర్ కార్యక్రమం: వివరాల్లోకి వెళ్తే అహ్మదీపూర్ గ్రామానికి చెందిన వంక సునీత ఈ మధ్యనే అనారోగ్యంతో ఆసుపత్రిలో చేర్చగా డాక్టర్లు క్యాన్సర్ గా గుర్తించారు. ప్రస్తుతం క్యాన్సర్ హాస్పిటల్లో వైద్యం చేయించుకుంటు మంచానికే పరిమితమైంది ఆమె భర్త మనోహర్ పెయింట్ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.ఈ మధ్యన మనోహర్ వాళ్ళ తల్లి చనిపోవడం, తండ్రి పక్షవాతంతో బాధపడడం, ఇప్పుడు భార్య క్యాన్సర్ వ్యాధితో బాధపడడం కుటుంబం మొత్తం ఆర్థికంగా చాలా ఇబ్బందుల్లో ఉన్నారని గ్రామస్తులు ద్వారా తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వాళ్ళ ఆరోగ్య ఖర్చుల నిమిత్తం రూ.20,000 రూపాయలు నగదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పాశికంటి బాలచంద్రం, ప్రధాన కార్యదర్శి కటుకం శ్రీనివాస్, కోశాధికారి కొల్లూరి శ్యాం ప్రసాద్, సైదా, శైలజ, కళ్యాణి, అధిక సంఖ్యలో గ్రూప్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని దర్శించుకున్న ఆస ముత్యం (కండక్టర్)

**ఆలయ కమిటీ చైర్మన్ ఎల్పుల మహేష్ శాలువాతో సన్మానించారు**

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ ఆగస్టు 18 ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్ద గుండ వెల్లి గ్రామంలో ఉన్న అమ్మవారిని దర్శించుకున్న , హిందు వాహిని ప్రాంత సంపర్క సహ సంయోజక్ ఆస ముత్యం.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా చాలా మహిమలున్న అమ్మవారుగా శ్రీ రేణుకా మాత అమ్మవారు దర్శనమిస్తున్నారని, అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని వారు సంతోషం వ్యక్తం చేశారు, అదేవిధంగా రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆలయాలలో ధూప దీప నైవేద్యం లు ప్రతిరోజు జరిగే విధంగా హిందూ వాహిని నిరంతరం పనిచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అమ్మవారిని దర్శం చేసుకున్న ఆస ముత్యం బిఆర్ అంబేద్కర్ గృహిత అవార్డు పొందిన ఆసముత్యం అమ్మవారి ఫోటో ను బహుకరించిన ఆలయ కమిటీ చైర్మన్ ఏల్పుల మహేష్, తదితరులు పాల్గొన్నారు.



## టీఎంపీస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రాగుల రాజు ముదిరాజ్

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం:**



జగదేవపూర్ గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు రాగుల రాజు ముదిరాజ్ టీఎంపీస్ తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా టీఎంపీస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాగుల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు రాష్ట్ర ఉపాధ్యక్షుడి పదవి బాధ్యతలను కట్టబెట్టిన నీలం మధు మదిరాజ్ కు టీఎంపీస్ రాష్ట్ర అధ్యక్షుడు సుంకరబోయిని మహేష్ రాష్ట్ర కమిటీ బాధ్యులందరికీ గజ్వేల్ నియోజకవర్గం నాయకులకు అలాగే జగదేవపూర్ మండల ముదిరాజ్ సంఘం నాయకులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈపదవి నాకు మరింత బాధ్యత పెంచిందని, రెట్టింపు ఉత్సాహంతో ముదిరాజ్ సంఘం అభివృద్ధి కోసం పని చేస్తానన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం రాజులకు వ్యతిరేకంగా పోరాడిన మహానీయుడు ముదిరాజు ముద్దుబిడ్డ పండుగ సాయన్న పోరాట స్ఫూర్తితో తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి ఆధ్వర్యంలో ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

## అధికారులపై కుక్కల దాడి ఘటనపై ఎస్హెచ్ఆర్సీ కి అడ్వకేట్ ఫిర్యాదు

- విచారణకు స్వీకరించిన మానవ హక్కుల కమిషన్
- ప్రతివాదిగా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శిని చేర్చిన కమిషన్

**సికింద్రాబాద్, ఆగస్ట్ 17 ( సిద్దిపేట పవర్) :**



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో అధికారులపై వీధి కుక్కలు కరిచి గాయపరిచిన ఘటనపై సిటీకి చెందిన అడ్వకేట్ రామారావు ఇమ్మనేని చేసిన ఫిర్యాదును తెలంగాణ రాష్ట మానవ హక్కుల కమిషన్ విచారణకు స్వీకరించింది. ఈ ఘటనలో ప్రధాన ప్రతివాదిగా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శిని పేర్కొంటూ నెంబర్ 858/ఐఎన్/2025 ద్వారా విచారణకు నిర్ణయించింది. తుంగతుర్తి జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో ఇండిపెండెంట్స్ డే సెలబ్రేషన్స్ కు సంబంధించి ఏర్పాట్లలో ఉన్న ఆరుగురిపై వీధి కుక్కలు దాడి చేసి గాయపరిచాయని రామారావు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఓ వైపు వీధికుక్కల నియంత్రణపై సుప్రీం కోర్టు జోక్యం చేసుకున్నప్పటికీ జిల్లా ప్రభుత్వ యంత్రాంగం మాత్రం కుక్కల నియంత్రణలో నిర్లక్ష్యంగా ఉందన్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పై చర్యలు తీసుకోవాలని, వీధికుక్కల దాడిలో గాయపడ్డ ఆరుగురికి వైద్య సహాయం, తగిన పరిహారం అందించే విధంగా ప్రభుత్వాన్ని ఆదేశించాలని అడ్వకేట్ రామారావు తన ఫిర్యాదులో తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ను కోరారు.



# సెప్టెంబర్ 17న ఊరురా వాడ వాడల ముకుమ్మడి నిరాహార దీక్షలు

- రెవెన్యూ డివిజన్ సాధనే లక్ష్యంగా జేఏసీ అడుగు
- జేఏసీ చైర్మన్ డాక్టర్ పరమేశ్వర్

**చేర్యాల: ఆగస్టు 17 (సిద్దిపేట పవర్)** సెప్టెంబర్ 17 అనేది తెలంగాణ ప్రాంతానికి, ప్రజానీకానికి చరిత్రత్మకమైన దినం రోజున డివిజన్ ఉద్యమంలో భాగంగా జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని మరింత తీవ్రతరం చేయడానికి ఉద్యమ స్ఫూర్తిని గ్రామీణ స్థాయిలో బలోపేతం చేయడం కు కోసం సెప్టెంబర్ 17వ రోజున చేర్యాల ప్రాంత పరిధిలోని అన్ని గ్రామాలలో ఊరురావాడవాడలా ఉదయం 10గంటల నుండి 2గంటల వరకు జరిగే ముకుమ్మడి రిలే నిరాహార దీక్షలు చేయడానికి ప్రజలు ముందుకు వచ్చి విజయవంతం చేయాలని జేఏసీ చైర్మన్ డా. రామగల్ల పరమేశ్వర్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక జేఏసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఈ జేఏసీ ఇచ్చిన పిలుపులో చేర్యాల ఉనికి అస్తిత్వం, ఆత్మ గౌరవం కోసం జరిగే పోరాటంలో యువకులు మరింత క్రియాశీలక మైనటువంటి పాత్ర పోషించి ఈ ప్రాంత ఆత్మగౌరవానికి, పూర్వ వైభవాన్ని సాధించడానికి యువకులు, విద్యావంతులు, మేధావులు నిరార దీక్షలకు ప్రజలను సమయత్తం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జేఏసీ అందె అశోక్, అందె బీరయ్య, బుట్టి సత్యనారాయణ, గడిపె బాలనర్సయ్య, పోలోజు వెంకటాద్రి, కూడిక్యాల బాల్ మోహన్, నంగి కనకయ్య, బూరుగు సత్తయ్య, మల్లం అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యూచర్ సిటీకి భవిష్యత్తు లేదు..

## రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలన్నదే రేవంత్ ఆకాంక్ష

**ఆగస్టు 17 (సిద్దిపేట పవర్)**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పదే పదే చెబుతున్న ఊహాజనిత ఫ్యూచర్ సిటీకి భవిష్యత్తు లేదని, తన కుటుంబ సభ్యుల ప్రయోజనాల కోసం హైదరాబాద్ ఫార్మాసిటీ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలన్న రేవంత్ రెడ్డి ఆకాంక్ష నెరవేరదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. తెలంగాణ ఫార్మా సిటీ భూముల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి విజన్ లేని నాయకుడని, ఆయన తీసుకుంటున్న నిర్ణయాలతో ప్రజాధనం వృథా అవుతోందన్నారు. ఫార్మా సిటీ కోసం భూములిచ్చిన రైతులు మోసపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఫార్మా సిటీ ప్రాజెక్టును రద్దు చేసి, దాని స్థానంలో ఫ్యూచర్ సిటీ అనే అవాస్తవ, ఊహాజనిత ప్రాజెక్టును ప్రవేశపెట్టారని దుయ్యబట్టారు.

ఇది నిర్లక్ష్య నాయకుడు రాష్ట్రాన్ని పాలిస్తే ఏమవుతుందో దానికి ఫ్యూచర్ సిటీ ప్రచారం ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం.. ఒక నిర్దిష్ట ప్రజా ప్రయోజనం కోసం సేకరించిన భూమిని ఇతరుల ప్రయోజనం కోసం రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులకు మళ్లించడం సాధ్యం కాదని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ చట్టాన్ని ఉటంకిస్తూ తాను రెండేళ్ల క్రితమే అసెంబ్లీలో ఈ విషయంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించానని గుర్తుచేశారు. అయినా, రేవంత్ ప్రభుత్వం వందల కోట్ల రూపాయలు పీఆర్ కోసం ఖర్చు చేసి, ఇప్పుడు తీవ్రమైన న్యాయపరమైన అడ్డంకులను ఎదుర్కొంటోందని, చివరికి అధికారులు కూడా దీన్ని అంగీకరిస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో 56 గ్రామాల పరిధిలో హైదరాబాద్ ఫార్మాసిటీ కోసం 20వేల ఎకరాలతో ప్రతిపాదనలను తయారు చేసిందని.. స్థానిక రైతులు రాష్ట్ర ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి వచ్చి తమ భూములను హైదరాబాద్ ఫార్మాసిటీ కోసం ఇచ్చారని కేటీఆర్ గుర్తు చేశారు.

కొంతమంది తమ భూములు ఇవ్వడంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తే కాంగ్రెస్ మాత్రం అధికారంలోకి రాగానే హైదరాబాద్ ఫార్మాసిటీ కోసం సేకరించిన ప్రతి ఎకరాన్ని తిరిగి రైతన్నలకు ఇస్తామని హామీలు ఇచ్చి, ఇప్పుడు రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు స్నేహితుల కోసం అవే భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ వారిని నిండా మోసం చేసిందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం



చేశారు. రైతన్నలు ఫార్మా కంపెనీల కోసం కేటాయించిన భూముల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని కేటీఆర్ పేర్కొన్నారు. ఫార్మా సిటీ ప్రాజెక్టు కోసం గత ప్రభుత్వం కోట్లాది రూపాయల ప్రజాధనంతో మౌలిక వసతుల కల్పనను ప్రారంభించినా.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం దానిని పక్కన పెట్టి, ఇప్పుడు ఫ్యూచర్ సిటీ పేరుతో భూములను అక్రమంగా రియల్ ఎస్టేట్‌కు మళ్లించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ చర్యలు ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్నాయని, దాంతో ప్రజలు, ముఖ్యంగా రైతులు నష్టపోతారని కేటీఆర్ హెచ్చరించారు. ఈ మొత్తం వ్యవహారంపై ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజలకు, రైతులకు స్పష్టత ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాడుతుందని హెచ్చరించారు.

# ఎలక్షన్స్ వరకే పాలిటిక్స్.. తర్వాత అభివృద్దే లక్ష్యంగా ముందుకు...

**కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్**

**సికింద్రాబాద్, ఆగస్టు 17 (సిద్దిపేట పవర్):**

రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితమని, ఇక పదవీకాలమంతా అభివృద్దే లక్ష్యంగా ముందుకు వెళ్తామని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ అన్నారు. ఆదివారం బోయిన్ పల్లి వార్డు 6 అరవెల్లి ఎన్క్లేవ్, రాయల్ ఎన్క్లేవ్ కాలనీలలో రూ.39 లక్షలతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఓపెన్ నాలా పనులను ఎమ్మెల్యే, కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద మల్లికార్జున్ తో కలిసి ప్రారంభించారు. పనుల ప్రారంభోత్సవం అనంతరం కాలనీల వాసులతో సమావేశమ్యారు. స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేశ్ మాట్లాడుతూ.. ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం ద్వారా సమకూరుతున్న రూ.303 కోట్లతో కంటోన్మెంట్ నియోజకవర్గంలో గతంలో కనీవినీ రీతిలో అభివృద్ధి జరుగబోతుందన్నారు. అందరం సమన్వయం చేసుకొని కంటోన్మెంట్ నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# బోనమెత్తిన అంగన్వాడీ పిల్లలు

**చేర్యాల, ఆగస్టు 17 (సిద్దిపేట పవర్)**

తెలంగాణ సంస్కృతికి నిలువుటద్దమైన బోనాల పండుగ చేర్యాల మండలం వీరన్నపేట గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో జరిపారు..ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ అరుణ మాట్లాడుతూ ఈరోజు మా వీరన్నపేట గ్రామంలో బోనాల పండుగ సందర్భంగా, బోనాల విశిష్టత దాని అవశ్యకత మా పిల్లలకు అర్థం కావాలని వారితో బోనాలను చేయించి మా విద్యార్థులతో ఎత్తిపించడం జరిగింది..కార్యక్రమంలో పిల్లలు తల్లితండ్రులు పాల్గొన్నారు






# చాట్లపల్లిలో ఘనంగా బీరప్ప కు బోనాలు

**కుర్మ సంఘం సభ్యులు భూమల్ల లింగం**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :**


జగదేవపూర్ మండలం చాట్లపల్లి గ్రామంలో ఘనంగా బీరప్ప కు బోనాలు కుర్మ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బీరప్ప బోనాల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా కుర్మ సంఘం సభ్యులు భూమల్ల లింగం దర్గయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రతి శ్రావణ మాసం లో బోనాలు చేయడం జరుగుతుందని బీరప్ప చల్లని చూపు ప్రజలందరి పై ఉండాలని అష్ట ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు పిల్ల పాప గొడ్డ పాడి పంటలు సమృద్ధిగా పండాలని అందరి పై ఆశీస్సులు చల్లంగా ఉండాలని ఆ బీరప్ప దేవుని వేడుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమం లో పెద్దమనిషి కొండయ్య ఎంపీటీసీ దర్గయ్య బండారి మల్లేశం భూమల్ల మల్లేశం ఎల్లం లింగం కొండల్ బీరయ్య కనకయ్య రాజు రవి శ్రీకాంత్ బోగోర్ల కొండయ్య గుడిసె అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన రాజ్ ప్రకాష్ పాల్ పశ్చాత్తాప సమావేశాలు

**సికింద్రాబాద్, ఆగస్టు 17 (సిద్దిపేట పవర్):**

లార్డ్ చర్చ్ పాస్టర్ రాజ్ ప్రకాష్ పాల్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నగరంలోని ఎల్బీ స్టేడియంలో పశ్చాత్తాప సమావేశాల పేరుతో నిర్వహించిన సభలు ఆదివారంతో ముగిశాయి. హైదరాబాద్ లోని వివిధ ప్రాంతాలతో పాటు తెలంగాణాలోని వివిధ జిల్లాల నుంచి మూడు రోజుల పాటు వేలాది మంది క్రైస్తవులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాస్టర్ రాజ్ ప్రకాష్ పాల్, సిస్టర్ జెస్సీ పాల్ లు క్రైస్తవులకు ఆత్మీయ బోధనలు అందించారు. క్రైస్తవులు ఆత్మీయ జీవితంలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా ధైర్యంతో యేసు క్రీస్తుపై నిరీక్షణతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా దేశానికి, రాష్ట్రానికి అన్ని విదాల మంచి జరగాలని



ప్రజలందరూ సుఖ శాంతులతో ఉండాలని ప్రత్యేక ఉపవాస ప్రార్థనలు చేశారు.



# నర్మేట గ్రామంలో ఘనంగా పోచమ్మ బోనాలు

**నంగునూరు ఆగస్టు 17 (సిద్దిపేట పవర్)**

నంగునూరు మండలం నర్మేట గ్రామంలో ప్రజలు పోచమ్మ తల్లి కి బోనాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం రోజు.హ గ్రామంలో అన్ని కుల సంఘాల ప్రజలు పోచమ్మ తల్లికి ఉపవాసాలతో బోనాలు వండి పోచమ్మ ఆలయాంలో బోనాలతో నైవేద్యాలు సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. గుడి చుట్టూ ప్రదక్షిణలు చేశారు . ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మాట్లాడుతూ వర్షాకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండి అధిక దిగుబడులు రావాలని, తమ కుటుంబాలు చల్లగా ఉండాలని గ్రామ దేవతలైన పోచమ్మ, మైసమ్మ దేవతలకు పూజలు నిర్వహించి బోనాల సమర్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు , కుల సంఘాల పెద్దలు ,మహిళలు, చిన్నారులు తదితరులు



పాల్గొన్నారు .



# పోచమ్మకు శ్రావణ బోనాలు

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :**

డప్పు చప్పుళ్లు..పోతరాజుల ఆటపాటలు.. శివసత్తుల శిగాలతో జగదేవపూర్ మండలంలో తిగుల్ గ్రామంలో ఆదివారం రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శ్రావణమాసం బోనాలు చేశారు. ఉదయమే ఇళ్లను శుభ్రం చేసుకుని కొత్త కుండలను తీసుకువచ్చారు. మధ్యాహ్నం కొత్త కుండలకు పసుపు, కుంకుమ బొట్లు వేప కొమ్మలతో బోనాలను తయారు చేశారు. బొనాలను ఎత్తుకుని ఆటపాటలతో ఆడుతూ పోచమ్మ ఆలయానికి చేరుకుని అమ్మవారికి బోనాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పాడి పంటలు పండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, సభ్యులు అంజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, నర్సింహ రెడ్డి, అంజిరెడ్డి, కరుణాకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, లచ్చిరెడ్డి, దామోదర్ రెడ్డి, కనకారెడ్డి, రామకృష్ణ రెడ్డి, చంద్రారెడ్డి, కృష్ణరెడ్డి, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







రాష్ట్ర స్థాయి ఉత్తమ ఫోటో గ్రాఫర్ లుగా ఎంపిక అయిన సిద్దిపేట జిల్లా ఆంధ్రజ్యోతి ఫోటో గ్రాఫర్ బాబు రావు, సాక్షి జిల్లా ఫోటో గ్రాఫర్ సతీష్ ను శాలువ తో సత్కరంచి శుభాకాంక్షలు అభినందించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు .

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న వ్యక్తులపై సుమోటో కేసు నమోదు

**నంగునూరు, ఆగస్టు 17 (సిద్దిపేట పవర్ )**

నంగునూరు మండలం రాజగోపాల్ పేట పిఎస్ పరిధిలో ఆదివారం రోజు రాజగోపాల్పేట ఎస్సై తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేస్తుండగా అక్కినపల్లి గ్రామానికి చెందిన బైరి యాదగిరి తండ్రి కనకయ్య, నూనె రాజు తండ్రి కనకయ్య, మరియు పిడిశెట్టి సాయిలు తండ్రి బాలయ్య ముగ్గురు వ్యక్తులు కలసి తమ ట్రాక్టర్లో ఎలాంటి అనుమతి లేకుండా దొంగతనంగా అక్కినపల్లి వాగు నుండి ఇసుకను కోనాయిపల్లి గ్రామానికి తరలిస్తుండగా నర్మెట్ట గ్రామ శివారులో పట్టుకొని పీఎస్ కు తీసుకువచ్చి సుమోటో కేసు నమోదు చేయడం జరిగిందని రాజగోపాల్ పేట ఎస్ఐ వివేక్ చెప్పారు.